క్లుప్తంగా

ఆదివారమూ రిజిస్ట్రేషన్లు

నిడదవోలు: జిల్లా రిజిస్ట్రార్ ఆర్.సత్యనారాయణ ఆదేశాల మేరకు నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆదివారం కూడా రిజిస్ట్రేషన్ సేవలను అందిస్తున్నట్టు సబ్ రిజిస్ట్రార్ రాజబాబు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఏదైనా దస్తావేజులు దాఖలు చేసినవారి నుంచి రిజిస్ట్రేషన్‌తోపాటు స్టాంపు డ్యూటీ అదనంగా రూ.5 వేల ఫీజుతో రిజిస్ట్రేషన్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం లోహియా నగర్‌లో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మెరిపే జాన్‌రాజు, ప్రధాన కార్యదర్శి గెడ్డం రవీంద్రబాబు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి పోస్టర్లను శనివారం వారు ఆవిష్కరించారు. ఈనెల 10న పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించే సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాన్‌రాజు కోరారు. ఈ కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ నాయకుడు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ రాధారాణి, ఉపాధ్యాయుడు

నిడదవోలు రూరల్: విద్యార్థులు ఇష్టపడి మంచి మార్కులు సాధించాలని సర్పంచ్ బయ్యే రాధారాణి సూచించారు. మండలంలోని తాడిమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ విద్యాసంవత్సరంలో మంచి ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఐజాక్ న్యూటన్ పాండు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం



మానవత సంస్థ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న దాతలు

తాళ్లపూడి: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసినట్టేనని మండల మానవత సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్దనరావు అన్నారు. తాళ్లపూడిలోని సొలస దమయంతి ఆర్యవైశ్య కాల్యాణ మండపంలో శనివారం మండల మానవత సంస్థ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన సంజీవని వాలంటీర్ బ్లడ్‌బ్యాంక్ వారు సిబ్బంది ప్రకాస్ దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. 50 మంది రక్తదానం చేశారు. మండల మానవత అధ్యక్షుడు అంకెం సురేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు యండపల్లి శేఖర్, మానవత సభ్యులు అప్పన హనుమంతరావు, జి.మునేశ్వరరావు, పి.దుర్గాప్రసాద్, గోకవరపు మాణిక్యం, నక్కా వెంకటేశ్వరరావు, సనపల రాజశేఖర్, ఎ.వెంకటేష్, బి.శంకర్, అనిల్, మోహన్, జుజ్జవరపు వెంకట ప్రసాద్, ఆత్కూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత బస్సు పథకం అవసరం లేదు

నల్లజర్ల: మహిళలకు ఉచిత బస్సు పథకం హామీపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి, నిలిపివేసినా ఫర్వాలేదని జనసేన గోపాలపురం నియోజకవర్గ వీర మహిళ సెంథిల్ కుమారి అన్నారు. నల్లజర్లలో నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. సీఎం, డిప్యూటీ సీఎంలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ పునరాలోచన చేసి, ఉచిత బస్సు పథకం ఆపేసి, ఆ నిధులను అన్ని వర్గాలకూ ఉపయోగపడేలా అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తే మంచిదని అన్నారు. ఈ పథకంపై త్వరలో మహిళల అభిప్రాయాలు సేకరించి సీఎం, డిప్యూటీ సీఎంలకు అందిస్తానని చెప్పారు.

చెక్కుల పంపిణీ

గోపాలపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల ప్రమాదాలకు గురై చికిత్స చేయించుకున్న 19 మందికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు శనివారం రూ.9.5 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. వాదాలకుంట, వెదుళ్లకుంట, గుడ్డిగూడెం, వేళ్లచింతలగూడెం, జగన్నాథపురం గ్రామాలకు చెందిన వారు చెక్కులు అందుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దేవరపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పర్యటించారు. పలువులు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు రూ.1.01 కోట్ల విలువైన చెక్కులను అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఆంద్రు అనీల్, పార్టీ నాయకులు గన్నమని హరికృష్ణ, పెన్మత్స సుబ్బరాజు, ఉప్పులూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమిశ్రగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ భాగ్యలక్ష్మి, మహిళా ప్రజాప్రతినిధులు



గోపాలపురం ఎంపీడీఓ కార్యాయలంలో మహిళలను సత్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ నాయకులు



మల్లవరం వృద్ధాశ్రమంలో మహిళను సత్కరిస్తున్న దృశ్యం



డ్వాక్రా మహిళలలకు రూ. కోటి చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



ఉత్తమ సేవలందిస్తున్న హోంగార్డు దొడ్డా శ్రీదేవిని సత్కరిస్తున్న మహిళా పెన్సనర్లు

జగన్ పాలనలో మహిళా సాధికారత

- మహిళా దినోత్సవంలో మాజీ మంత్రి వనిత
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మహిళలకు సత్కారం

దేవరపల్లి: గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళలు సాధికారత సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందారని రాష్ట్ర మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ సమన్వయకర్త తానేటి వనిత అన్నారు. యర్నగూడెంలోని ఆమె క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వనిత, పలువురు నాయకులు, మహిళలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళలతో కలిసి వనిత కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం గత సీఎం జగన్ అన్ని సంక్షేమ పథకాలనూ వారి పేరిట అమలు చేశారని వనిత తెలిపారు. మహిళలకు ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కులమత వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి మహిళకూ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. మహిళలు కొన్ని సందర్భాల్లో వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. మహిళలందరూ సంఘటితమై ప్రభుత్వ మహిళా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వనిత పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేయాలని మహిళలను కోరారు. గ్రామ స్థాయి నుంచి మహిళా విభాగాలను బలోపేతం చేయాలని ఆమె అన్నారు. సభలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, ద్వారకా తిరుమల, నల్లజర్ల, గోపాలపురం మండలాల పార్టీ అధ్యక్షులు ప్రతాపనేని వాసుబాబు, వెల్లంకి సుబ్రహమణ్యం, వెలగా శ్రీరామూర్తి, శాప్ మాజీ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాలి వేణు, ఆచంట అనసూయ, బంకా అప్పారావు తదితరులు కూడా ప్రసంగించారు. కార్యక్రమంలో గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నల్లజర్ల జెడ్పీటీసీ సభ్యురాలు ముప్పిడి లక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాకారపు బంగారమ్మ, నల్లజర్ల ఎంపీపీ బంకా విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వామిశెటి పావని, పార్టీ మండల అధ్యక్షురాలు కడలి హైమావతి, కొనకళ్ల సీతామహాంకాళి, సర్పంచ్ బొంతా భరత్‌బాబు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

దేవరపల్లి: విద్యార్థులకు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకుని, జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని స్థానిక ఎస్సై వి.సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక బీహెచ్‌ఎస్సార్ వీఎల్‌ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫేర్‌వెల్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కరస్పాండెంట్ డి.సువర్ణరాజు కళాశాల చైర్‌పర్సన్



మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి తానేటి వనిత తదితరులు

మేరీ కమలను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ బీడీఎస్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్లకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. కళాశాల ఏఓ డి.ఆనంద ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: మండలంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి సూర్యప్రకాశరావు, మండల గౌరవాధ్యక్షుడు కేశిరాజు సీతారామయ్య, అధ్యక్షుడు పప్పు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు. మండల శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యాన స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మహిళా దినోత్సవం నిర్వహించారు. సీఐటీయూ గౌరవాధ్యక్షురాలు మల్లిపూడి వెంకటలక్ష్మి, యూనియన్ నాయకులు తొర్లపాటి ఇందిర, ఐకేపీ యానిమేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.స్వరూపరాణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భగత్, రైతు సంఘం నాయకుడు ఉండవల్లి కృష్ణారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కె.రత్నాజీ పాల్గొన్నారు.

లక్ష్యాల సాధన దిశగా సాగాలి

ఉండ్రాజవరం: లక్ష్యాల సాధనకు మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎంపీడీవో వి.రామారావు అన్నారు. ఉండ్రాజవరం మండల సమాఖ్య భవనంలో ఎంపీడీవో రామారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ప్రతి డిపార్ట్‌మెంట్ నుండి కొంత మంది ప్రతిభావంతులను సత్కరించారు. ఏపీఎం టి.బాలకొటయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌభాగ్యలక్ష్మి, ఎంఈవో–2 శారదజ్యోత్స్న, ఐసీడీఎస్ సూపర్వైజర్లు బాల సరస్వతి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. పాలంగి సచివాలయంలో మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొక్క శ్రీనివాసు, సెక్రటరీ ఎండి.హసన్‌జానీ, వార్డ్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

నిడదవోలు రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. సమిశ్రగూడెం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి అధ్యక్షతన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను, డ్వాక్రా మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, ఏవో జగన్నాథరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పి.నళిని, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. సమిశ్రగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మనోజ్ఞ ఎడ్యూకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్య మహిళా కార్మికులను సన్మానించారు. ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ కుంచాల విజయ, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. తాడిమళ్లలో సర్పంచ్ బయ్యే రాధారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులను సన్మానించారు.

గోపాలపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా నాయకులను, అధికారులను ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకర్ల రామతులసి, ఐసీడీఎస్ పీఓ రాజేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్లను, మండల పరిషత్ కార్యాలయ మహిళా సిబ్బందిని సత్కరించారు.

చాగల్లు: మల్లవరంలో గాంధీసేవా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో లకంసాని వీరీన్ మానస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళలను మాజీ సర్పంచ్ లకంసాని సూర్యప్రకాశరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.లలితాంబా, లకంసాని వీరభద్రరావు, లకంసాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



మేరీ కమలను సన్మానిస్తున్న మహిళలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

మహిళలు గుర్తింపు తెచ్చుకోవాలి

నిడదవోలు: మహిళలు సామాజిక సేవతో పాటు రాజకీయంగా తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ద్వారా ఎనిమిది స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.1 కోటి చెక్కును సంఘ సభ్యులకు చైర్మన్ ఆదినారాయణ అందజేశారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు ఆర్పీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, టౌన్ ప్లానింగ్ అధికారి సుప్రియ, మెప్మా సీఎంఎం జ్యోతి, కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, కొత్తపల్లి సుప్రియ, చిలకల శారదాదేవి, అహ్మదున్నీసాబేగం, గుర్రం శాంతిశ్రీ, ఎండీ షకీరాబేగం పాల్గొన్నారు.

కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్సనర్ల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎస్సై పరమహంస పాల్గొని హోంగార్డుగా ఉత్తమ సేవలందిస్తున్న దొడ్డా శ్రీదేవిని, స్టేట్ బ్యాంక్ ఉద్యోగిని యతిరాజుల మీనాక్షి పద్మావతిలను ఘనంగా సత్కరించారు.

అధ్యాపకులకు సత్కారం

స్థానిక ఎస్‌వీఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్ రంగా వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోతితో పాటు మహిళా అధ్యాపకులను సత్కరించి నూతన దుస్తులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు జేష్ట వెంకటేశ్వరరావు, కార్యదర్శి బేతిన రామన్, బండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రాగోలపల్లిలో మహిళలను సత్కరిస్తున్న జాన్ వెస్లీ తదితరులు

నల్లజర్ల: ప్రకాశరావుపాలెంలోని వైజ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, పోలీసు శాఖ ఆధ్వర్యాన మహిళా దినోత్సవం నిర్వహించారు. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి, ముఖ్య అతిథిగా హాజరైన సీఐ విజయ శంకరం బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ సింహాద్రి, ప్రిన్సిపాల్ అరవింద కుమార్, కరస్పాండెంట్ ఎ.త్రిమూర్తి, ఎస్సై కె.రమేష్ పాల్గొన్నారు.

పార్డ్ ఇండియా ఆధ్వర్యాన..

పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన స్థానిక కుట్టు సెంటర్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. నల్లజర్ల, నబీపేట సర్పంచ్‌లు పల్లి జ్యోతి, గోతం సత్యలక్ష్మిలను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ మండల శాఖ అధ్యక్షుడు ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాగోలపల్లిలో..

తాళ్లపూడి: రాగోలపల్లిలో బెరాక ప్రార్థనా మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. జేకే ఫౌండేషన్ అధినేత రాబిన్‌పాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రైస్తవ విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా మహిళలకు బహుమతులు అందజేశారు. రెవ ఎం.ప్రసాద్, రెవ రామ్మోహన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థినిని సత్కరిస్తున్న సీఐ విజయ శంకరం



దేవరపల్లిలో రిటైర్డ్ ఉద్యోగుల అసోషియేషన్ ఆధ్వర్యాన మహిళలకు సత్కారం

మహిళా హామీలను విస్మరించిన చంద్రబాబు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు



కొవ్వూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహిళలను సత్కరిస్తున్న తలారి వెంకట్రావు

కొవ్వూరు: మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అన్ని విధాలు మోసం చేసిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. పట్టణంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అమ్మఒడి, విద్యాదీవెన, ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, సున్నా వడ్డీ, ఇంటి స్థలం,ఇళ్లు అన్నీ మహిళల పేరుతో అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ఏడాదికి మహిళాభ్యుదయం కోసం రూ.13వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. చంద్రబాబు మహిళలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. తాను అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు యాభై ఏళ్లకే పింఛను సదుపాయం, ఏడాది మూడు గ్యాస్ సిలెండర్లు, 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకి రూ.1,500 చొప్పున అందిస్తామంటూ చంద్రబాబు కల్ల బొల్లి కబుర్లు చెప్పారని అన్నారు. ఇప్పుడు స్త్రీ నిధి నిధులు సైతం చంద్రబాబు మళ్లిస్తున్నారని ఆరోపించారు. కుటుంబాన్ని చక్కదిద్దే అక్కచెల్లెమ్మలు చంద్రబాబు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం మహిళా నాయకురాళ్లను ఆయన శాలువా కప్పి సత్కరించారు. చిక్కాల సర్పంచ్ కొయ్య మణి, కౌన్సిలర్లు అంకోలు వెంకట లిల్లీ పద్మలీల, మద్దిపట్ల సాయిగీత, చీరా అరుణకుమారి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కట్టా ఉమామహేశ్వరి, బోడసింగి తులసీ తదితరులను సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమణి రమేష్ బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరిపో వీర్రాజు, ఇంటి వీర్రాజు, బోడపాటి హనుమంతరావు, చిట్టూరి అన్నవరం, పాకా మోహన్‌రావు, కొయ్యా దుర్గరావు, కవల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ ఆఫీసు వద్ద మెప్మా ఆధ్వర్యంలో..

మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారని ,మహిళాభ్యుదయం కోసం కూటమి ప్రభు త్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులను సత్కరించారు. మునిసిపల్ చైర్మన్ బావన రత్నకుమారి, ఆర్డీవో రాణి సుస్మిత, మెప్మా టౌన్ మిషన్ కో–ఆర్డినేటర్ జేవీవీఎన్ భవానీ, సీఏ సుజాత, టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరిలో మృతి చెందిన యువకులకు ఘన నివాళి



తాడిపూడిలో మృతుల కుటుంబాలకు నగదు, చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి, తదితరులు



తాడిపూడిలో యువకుల చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు

తాళ్లపూడి: గోదావరిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు యువకుల కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.5లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. భవిష్యత్‌లో గోదావరి ఇసుక ర్యాంపుల ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత నెల 26న మహాశివ రాత్రి నాడు గోదావరిలో స్నానానికి వెళ్లి నీటిలో మునిగి మృతి చెందిన తాడిపూడి గ్రామానికి చెందిన పడాల దుర్గా ప్రసాద్, పడాల దేవదత్త సాయి, అనిశెట్టి పవన్ గణేష్, గర్రే ఆకాష్, తిరుమలశెట్టి పవన్ కుమార్ సంసంతాప సభను గ్రామస్తులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ముప్పడి వెఉంకటేశ్వరావు, ఆర్డీవో రాణి సుస్మితల చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5 లక్షలు చొప్పున చెక్కులను అందజేశారు. అనంతరం మండల యువగళం నాయకుల ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు చొప్పున లక్షా ఇరవై ఐదు వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సంతాప సభలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, సర్పంచ్ నామా శ్రీనివాస్, మండిగ గిరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

దేవరపల్లి: గుండుగొలను–కొవ్వూరు జాతీయ రహదారిపై దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొవ్వూరు మండలం ఐ.పంగిడికి చెందిన యువకుడు విజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. చేబ్రోలులోని తన స్నేహితుడి ఇంటికి వెళ్లి తిరిగి బైక్‌పై వస్తుండగా దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద ముందు వెళుతున్న కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో విజయ్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్సకోసం గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కొరకు రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై సుబ్రహమణ్యం తెలిపారు.

తలారిని కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు



తలారి వెంకట్రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీర్రాజు

కొవ్వూరు: ఇటీవల నూతనంగా నియమించిన వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మెరిపో వీర్రాజు శనివారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమణి రమేష్‌బాబు, పాకా మోహన్‌రావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 324 కేసుల పరిష్కారం



కొవ్వూరులో కక్షిదారులను విచారిస్తున్న జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి అనురాధ

కొవ్వూరు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో నిర్వహించిన మెగా జాతీయ లోక్ అదాలత్‌లో 324 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.అనురాధ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కారం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈలోక్ అదాలత్‌లో 101 సివిల్ కేసులు, 223 క్రిమినల్ కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యాయి. వీటి ద్వారా రూ.57,09,0, 366 మొత్తం కక్షిదారులకు చెల్లించేలా రాజీ కుదిరింది. మొత్తం మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎం.అనురాధ, న్యాయవాది చక్ర పాణి సభ్యుడిగా ఒక బెంచ్, రెండో బెంచ్‌కి సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతీ, న్యాయవాది ఎం.వెంకటేష్ సభ్యులుగా క్రిమినల్ కేసులు పరిష్కారించారు. మూడో బెంచ్‌కి ప్రిన్సిపల్‌గా జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, సభ్యుడిగా న్యాయవాది ఎం.రఘురామ్‌లు వ్యవహారించారు. కక్షిదారులకు బార్ అసోసియేషన్ తరుపున అల్పాహారం ఏర్పాటు చేశారు.

జాతరలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదు

గోపాలపురం: మండలంలో జరిగే జాతరల సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలూ జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని గోపాలపురం ఎస్సై కర్రి సతీష్ కుమార్ తెలిపారు. నందిగూడెం, కరగపాడు గ్రామాల్లో దుర్గమ్మ తల్లి జాతర, ఆంజనేయస్వామి విగ్రహ ప్రారంభోత్సవాలు జరిగే ప్రాంతాలను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, నందిగూడెం జాతరలో పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, రాత్రి వేళ దుర్గమ్మ ఆలయం వద్ద మద్యం తాగినా, అసభ్యకరంగా ప్రవర్తించినా కమిటీ సభ్యులు గుర్తించి తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.